بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 06.01.2017 (Telugu)**

# వఖ్ఫె జదీద్ 60వ వార్షిక గొప్ప ప్రకటన

## వఖ్ఫె జదీద్ చందాదారుల ఆర్థిక త్యాగముల విశ్వాసపూర్వక ప్రస్థావన

### కీ.శే.మిర్జా ఖలీల్ అహ్మద్ గారి సతీమణి గౌ॥ అస్మా తాహిరహ్, చౌధ్రి హమీద్ నస్రుల్లాహ్ ఖాన్ గారి సద్గుణముల ప్రస్థావన

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 06.01.2017 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

తమ ఆనందము కొరకు, తమ ఉద్ధేశముల కొరకు మానవుడు ప్రపంచములో ధనమును ఖర్చు చేయును. అప్పుడప్పుడు దాన ధర్మములు కూడ చేయును. కాని ప్రపంచములోని ప్రతి నగర, ప్రతి దేశవాసులందరు ఒకే హస్తముపై ఏకమై, ధర్మ ప్రచారము, ప్రజా సేవ అను ఉద్ధేశము కోసం ఖర్చు చేయుటకు ప్రతి సభ్యుడు తమ ధనమును ప్రవేశపెట్టు సంఘము, జమాఅత్ ప్రపంచములో ఎక్కడా లేదు. ఇలా ప్రవేశ పెట్టునది కేవలం ఒక్క జమాఅత్ మాత్రమే. అల్లాహ్ తఆలా ఈ ఉద్ధేశము కోసమే స్థాపించిన జమాఅతే ఇది. ఇది అం౹హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసుని జమాఅత్. ఇది మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ జమాఅత్. ప్రపంచమంతటా ఇస్లాంను వ్యాపింపజేయు కార్యము వారికి అప్పగించబడినది. ఈ జమాఅత్ సుమారు గత 128 సం॥ల నుండి ఇస్లాం మరియు ప్రజా సేవ కొరకు తన ధనమును త్యాగము చేయుచున్నది. ఖుర్ఆన్ బోధన అనుసారము ధనమును వినియోగించే సరియైన స్థానము, ధన త్యాగ భావమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ జమాఅత్‌నకు తెలిపినందుకే ఇలా జరుగుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

నేడు ఇస్లాం అతి క్షీణ దశలో యున్నది. కనుక అల్లాహ్ మార్గములో ఖర్చు చేయాలని నేను పదే పదే ఆదేశించుచున్నాను. బాహ్యాంతర లోపములను చూచి మనసు ఆందోళన చెందుచున్నది. ఇస్లాం ఇతర విపక్ష మతములకు బలైపోవుచున్నది. ఈ స్థితి ఏర్పడినందుకు మనము ఇస్లాం ప్రగతి కొరకు పాటు పడకూడదా? ఈ ఉద్ధేశము కొరకే అల్లాహ్ తఆలా ఈ సంస్థను స్థాపించినాడు. ఇస్లాం ప్రగతి కొరకు శ్రమించుట కూడ అల్లాహ్ తఆలా ఆదేశము, అభీష్టమును అనుసరించటయే.

మరల ఇట్లనిరి. అల్లాహ్ తఆలా మార్గంలో ఖర్చు చేసిన దానికి కొన్ని రెట్లు పెంచి అధికముగా ఇస్తాననే అల్లాహ్ తఆలా వాగ్దానములు కూడ గలవు. ఇహలోకములోనే అతనికి ఎంతో లభించును. ఎంత మేరకు సుఃఖము లభించును, మరణించిన తరువాత పరలోక ఫలితమును కూడ అతడు పొందును. కనుక ఇస్లాం ప్రగతి కొరకు తమ ధనమును ఖర్చు చేయగలరని ఇప్పుడు నేను మీరందరికి సూచించుచున్నాను. వారి అనుచరులు ఈ విషయమును అర్థము చేసుకొని తమ ధనమును ధార్మిక అవసరాల కొరకు సమర్పించిరి.

తమ అవసరాలను పట్టించుకోకుండా ధార్మిక అవసరాల కొరకు పోటా పోటీగా త్యాగములు చేసిన అనేక మంది ఉదాహరణలను తమ పుస్తకములు, ప్రచవనములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ సభ్యులకు ఈ త్యాగముల అభిరుచిని ఎంతగా కలిగించినారనగా ఒక తరం తరువాత మరో తరం త్యాగములు చేయుచు వస్తున్నారు. అంతే గాక సుదూర దేశాల ప్రజలు, తరువాత అహ్మదియ్యత్‌లో చేరినవారు, చేరుచున్నవారు కూడ గత మహనీయుల త్యాగముల ఈ విషయములను లేదా ఫలానా ఉద్ధేశము కొరకు త్యాగము చేయవలసిన అవసరమున్నదని విన్నప్పుడు,

